


# ప్రముఖాంధ్ర

## ప్రపంచ తెలుగుల మానస పత్రిక

డిసెంబర్ 2012

సంపుటి : 18 **215** సంచిక : 12




# భరతఖండం రెండు ఖండాలుగా విడివడకుంటే - విభజన విత్తులు దేశంలో మొలకలెత్తేవి కావు -

## - సరిహద్దు సంగ్రామములు చిగురించేవి కావు -

ప్రపంచ శాన్తిని కోరే భారతదేశం, తన దేశంలోనే ప్రశాంతిని కోల్పోయింది. తన దేశాన్నే ముక్కలు ముక్కలుగా చేసుకున్నది. చతుర్దిశలా మహాసాగరాలు చుట్టి, చతురంగ బలాలు–బలం (అనగా చాతుర్వర్ణ వ్యక్తుల బలం అనుకో వచ్చు!) చతుర్వేద సౌరవిజ్ఞానం జ్ఞాన చక్షువులకు విజ్ఞానం కూర్చి, సత్యం, ధర్మం, క్షమ, ఓర్పు, త్యాగం అను నీతిపాఠాలను బోధించి, సత్యఅహింస సారాన్ని, దైవభక్తిని పౌరుల నరనరాల్లోనూ పొంగి పొరలేట్టు చేసింది భరత ఖండమే.

'అభీః', 'బలముపాస్య' అనే రెండు మాటలను **నిర్భయంగా ఉండు! బలమును ఉపాసించు. నీవు పుట్టిన నేలను ప్రేమించు! మట్టినుండే సమస్తమూ సముపార్జించు, సుఖముగా జీవిస్తూ, పరులను కూడా నీవలనే ప్రేమించు** – అను వేదవాక్కునే మహాకవి గురజాడవారు 'దేశమును ప్రేమించుమన్నా, మంచియన్నది పెంచుమన్నా! వట్టి మాటలు కట్టిపెట్టి, ఘట్టి మేలును తలపెట్టవలెనోయ్' అన్న మాటలు వేదం యొక్క మాటలే! పూర్వులందరూ ఈ మాటలను గౌరవించారు. 'ఇది నా దేశం – ఇది నేను పుట్టిన భూమి'. నాకు జన్మనిచ్చిన నేలతల్లికి జీవితాంతమూ ఋణపడి ఉంటాను, ప్రకృతి మాతను పూజిస్తాను. నీరు, నిప్పు, గాలి, చిలుకాకు పచ్చనితనంతో కూడిన పైరులు, పాడినిచ్చే పశు సంపదనూ ఈ దేశము నాకిచ్చింది – అంటూ పరవశించిన బకించంద్ ఛటర్జీ 'వందేమాతరమ్' గీతం రవీంద్ర కవీంద్రుని 'జనగణమన' గీతంతో ప్రజలనుత్తేజ పరిచింది. భారత పుణ్యభూమి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంలో పౌరుల్లో దేశభక్తినీ, దైవభక్తి కల్గించటంలోనూ భారతదేశం, అందు అంతర్భాగమైన ఆంధ్ర ప్రాంతం ముందుండీ సస్యశ్యామల కోమలంగా అభివృద్ధి చెందింది. కానీ, యే దుర్దినము కారణంగానో, యేదో దృష్టి దోషమో సంభవించింది, ఇనుప గజ్జల పాదంతో బ్రిటీష్‌వాడు ప్రవేశించాడు.

ఏక ఖండంగా ఉన్న భారతఖండంలో ఎన్నో యుగయుగాల్నుంచీ అంతర్భాంగా ఉన్న టిబెట్, నేపాల్‌లను మననుంచి విడివడేట్టు చేసారు. తరువాత, భారతదేశ పౌరుల స్వరాజ్య పోరాటంతో (మరికొన్ని కారణాలతో వాళ్లు బలహీనమై) మన దేశాన్ని మనకు విడిచిపెట్టిపోతూ, అఖండంగా ఉన్న భారతఖండాన్ని రెండు చీలికలయే పర్వాన్ని కల్పించి, భారత్, పాకిస్థాన్‌లుగా విడగొట్టించి వెళ్ళారు. వారు పాకిస్థాన్‌గా వెళ్ళిపోయినప్పుడు మనవాళ్ళు మన దేశానికి హిందూస్థాన్‌యని గానీ, భారత్ అనిగానీ, నామకరణం చేసుకోవాలనే జ్ఞానం కలుగలేదు. ఆంగ్లేయుల ఎంగిలి లక్షణాలు అబ్బిన మనవారు 'ఇండియా' అనే పేరుకు సమ్మతించిందప్పటి నాయకవర్గం. అప్పట్నించే దేశానికి పాట్లు ప్రారంభమయ్యాయి.

ఇంగిత జ్ఞానం దిగజారుతూ, ఇంగ్లీషు భాషా, పాశ్చాత్య సంస్కృతీ ప్రబలి, అన్ని సాంప్రదాయాలను బలి చేసింది. దేశాభిమానం దిగజారుతూ వచ్చింది. దేశభక్తి రాహిత్యం, నీ(రీ)తి రహితమైన రాజకీయం, అవినీతి, వెన్నుపోట్లు, వామపక్ష జ్వాలా జ్వలితంతో అగచాట్లు ఉవ్వెత్తున కుదిపివేస్తున్నాయ్, కాశ్మీర్‌లోని అర్ధభాగం ఆక్రమించి 'ఆజాద్ కాశ్మీర్' అన్నారు. మిగతా అర్ధభాగాన్ని కూడా మ్రింగాలనెడి 'ఆశ'తో మార్గాలను పాకిస్థాన్ వెదుక్కుంటూంది. టిబెట్‌ను గుటకాయి స్వాహా చేసిన 'చైనా' హిమత్పర్వతాలను దొలిచి, భారత సరిహద్దు వరకూ రహదారుల నిర్మాణం చేసుకుంటుంది. హిందువులు కైలాసంగా విశ్వసించే కైలాస పర్వతం, మానవసరోవరం వెళ్ళాలంటే 'చైనా' అనుమతిని తీసుకోవాల్సి ఉన్నది. అస్సాం వంటి ఈశాన్య రాష్ట్రాల్లో కల్లోలాలని రేపి, భారత్‌లోకి చొరబడాలని చూస్తోంది చైనా. కాశ్మీర్‌లో ఏకు మేకై కూర్చున్న పాకిస్థానీలూ భారత భూభాగాలను కబళించాలని చూస్తున్నారు. దేశ విభజన జరుగకుండా, భారత ఖండం అఖండ ఖండంగా ఉంటే ఉగ్రవాద భీతి మన దేశానికి ఉండేది కాదు.

భాషా రాష్ట్ర విభజన జరుగకుండా ఉంటే తెలంగాణా సమస్య చిగురించేది కాదు. విభజన పాఠాలు నేర్పిన బ్రిటిష్‌వాడు వెళ్ళిపోయినా, **వాళ్ళ భాషా శ్వాస, విభజన ధ్యాసా** మన దేశ రాజకీయాల్లో జీవిస్తూనే ఉన్నది. మనకున్నది రాజకీయ నాయకులే కాని రాజనీతిజ్ఞత కల నాయకులు అరుదు. దేశభక్తి ఉన్నవారు అరుదు. ఎవరికి వారు పదవులు మ్రింగాలనుకోవడం, అందుకై ప్రక్కవాడిని దిగత్రొక్కాలనుకోవడం, ప్రభుత్వాలను పడగొట్టడం, మన దేశ నాయకుల్లో ప్రబలిన దుర్మార్గం.

త్యాగబుద్ధి కల నాయకుల తరం వెళ్ళిపోయింది, ద్రోహరోగబుద్ధి కల నాయకుల తరం వచ్చింది. కులాలు ఉండరాదంటూనే కులగజ్జిని పోషించడం ద్వైదైషికం. ప్రపంచంలో హిందూత్వం కొంచెమేయని కించపరుస్తూ వ్రాసాడొకడు. వాడికి కించభావం తక్క, కించిత్తైనా చరిత్ర తెలియదు. వార్తాపత్రికలు ఇలాటి వార్తలను వ్రాయడం సిగ్గుచేటు.

భారతదేశంలో ఉంటూ, భారతదేశ తిండిని తింటూ 'భారతీయత'ను కాదంటున్నాడు. కాషాయం అంటున్నాడు. కాషాయం ఏదీ చేదు కషాయం కాదని చెప్పే నాయకుడు లేడు. గర్హించే నాయకుడు లేడు.

బ్రిటిష్‌వాణ్ణి ఆదర్శంగా తీసుకున్నవాళ్ళం, ఆ భాషనూ, సాంప్రదాయాన్నీ, ఆదర్శంగా తీసుకున్నట్టు మనమూ ఆదర్శంగా తీసుకోవాలిగా! వాడి ధ్యేయమైన 'దేశభక్తి'ని ఎందుకు ఆదర్శంగా తీసుకోడు. వాడికి వాడి దేశంపై భక్తి, వాడి భాషపై భక్తి, వాడి సంస్కృతిపై భక్తి ఉన్నాయ్. మరో దేశంపై ఆధిక్యత సంపాదించాలనీ, వాడి భాషా సంస్కృతులను ఆ దేశంపై రుద్దాలని చూస్తాడే తక్క, ఆ దేశ సంస్కృతీ సాంప్రదాయాలను హర్షించడు. 'రోమ్'లో ఉంటే 'రోమన్' భాషను మాట్లాడాలని ఆ దేశ పౌరుడు తన ప్రత్యేకత కోసం తపన పడడాన్ని బ్రిటిష్‌వాడు సహించడు. 'ఛత్, కుదరదు. మా, 'ఇంగ్లీషు' నే మాట్లాడు అంటూ స్వభాషాభిమానాన్ని రుద్దుతూ దేశాభిమానం చాటుకుంటాడు. అన్నీ అనుకరించిన మనవాడు, ఈ భావన నెందుకు అనుకరించడు?



బుధజన విధేయుడు
*గోటేటి శ్రీరామారావు*

Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



# ఒక కోటి రూపాయలు విరాళమిచ్చిన 7 గురు కుటుంబ సభ్యుల కుటుంబానికి 20 ఏళ్లపాటు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పిస్తామని-తిరువణ్ణామలై ఆలయ నిర్వాహకులు ప్రకటించారు!

## ఉచిత దర్శనాలకే ఉట్టికొడుతున్నావా, దేవా! - సామాన్యుడు చూడలేని భోగాలు! రుచిచూడని భోజ్యాలు!!

**ఓ** ప్రక్క హిందూ మతం కుదించుకుని పోతున్నది. రాముడు, కృష్ణుడు, శివుడు, బ్రహ్మాది దేవుళ్ళు దోషపూరితులు, వేదపురాణాలు బ్రాహ్మణులు కల్పించిన రాతలు అంటూ దుయ్యబట్టిన ఓ ప్రొఫెసర్– ప్రపంచంలో హిందూ సామ్రాజ్యం కుదించుకుని పోతున్నది. నేపాలు దేశం రాజులను త్రోసి 'హిందుత్వాన్ని' కమ్యూనిష్టులు నేలరాస్తున్నారు. ఇండియాలో కూడా హిందువులను మతశక్తులు, కాషాయ ప్రవృత్తిపరులుగా చేసి, దోషులుగా పరిగణిస్తున్నారు. హిందూమతానికివి క్షీణదశరోజులే! క్రైస్తవ, ఇస్లాము మతాలకు ఎన్నో దేశాల్లో స్థానం ఉన్నది అంటూ ఆంధ్రదేశపు కూడు తిని, గూడు కలిగి, చదువులు చదివి, రక్తమాంసాల కండరాల బలం తో బలిసిన ఆ చదువరి తెలివి ఎక్కువై, తలబిరుసెక్కి మాట్లాడుతూంటే తెలుగు పత్రికలు ఆయన గ్రంథాన్ని పరమానందకరంగా ప్రచురించారు. ఇలాటి నాస్తికులు, క్రైస్తవ ప్రచారకులు, ఇస్లాము తీవ్రవాదులు నలుమూలల్నుంచీ గునపపు పోట్లు పొడుస్తూంటే, సిగ్గూ ఎగ్గూలేని మన వాళ్ళు కొందరు వారికి బాసట పలుకుతున్నారు.

మనం వెర్రిబాగులం. అన్ని మతాలూ ఒకటే ధర్మబోధన చేస్తున్నాయ్. అందరు దేవుఁళ్లూ ఒకటేనని స్తోత్రబోధలు చేస్తున్నారు. వారెవ్వరికీ దేఁవుళ్ళనే వాళ్ళు లేరు. మతప్రవక్తలూ, దేవుని కుమారులే! విశ్వాత్మయైన దేవుడు పలు అవతారములెత్తినదీ, వేదాలను ఉద్ధరించినదీ, పురాణాలు, ఇతిహాసాలూ, భూగోళిక భవిష్యదర్శనం చేసి, ప్రపంచానికి అంతరిక్ష జ్ఞానం అందించింది సర్వసంఘపరిత్యాగులూ తపోధనులైన మన ఋషులూ, మునులే!

హిందూ మతం మతతత్త్వ శక్తులతో కూడుకున్నదని, వాళ్ళపై వేటు వేస్తున్న పాలక ప్రతి పక్షనాయకులే చిన్న చూపు చూస్తూ, ఉచ్చగుంటలో చేపలు పట్టినట్లు, వారి ఓట్ల కోసం వెంట పడుతున్నారు. వాళ్ళ చర్చిల్లనూ, మసీదులనూ స్వతంత్ర్యంగా వదిలివేసి, బంగారు గుడ్లుపెట్టే హిందూ దేవాలయ, ధర్మాదయ శాఖను గుప్పిటపెట్టుకుని, వాటి ఆదాయాన్ని గుటకాయిస్వాహా చేస్తున్నారు. సగం శాతం ప్రభుత్వోద్యోగులను ఆ దేవాలయ ధర్మదాయ శాఖలోకి రుద్దారు. ఆంధ్రప్రదేశ్‌లో వైశ్యులు కట్టిన ధర్మసత్రములనూ, ఆదాయం వచ్చే చిన్న చిన్న ఆలయాలను కూడా వారు వదల్లేదు. పెద్ద పెద్ద ఆలయాల్లో పెద్ద పెద్ద ఉద్యోగుల్నే కాదు, పాలక మండళ్ళు అంటూ పెట్టి రాజకీయ నాయకులను రుద్దుతున్నారు. ఈ రోకటి పోటునే గాకుండా గోరుచుట్టూపై రోకటిపోటు అన్నట్లు ప్రసిద్ధి దేవాలయాల్లో దేవుని దర్శనం చేసుకోవాలంటే లక్షలకు లక్షలు పోసి సేవా టిక్కెట్లు కొనుక్కోవాలి.

### భక్తులకు పిడుగులాటి కోటి రూపాయల పిడిగుద్దు!

**త**మిళనాడులో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వరుణ్ణి, అమ్మవారినీ ప్రత్యేకంగా 7 గురు కుటుంబీకులు దర్శించాలంటే, కోటి రూపాయలు కట్టి 20 సంవత్సరాలు స్వామి, అమ్మవార్లను త్వరితంగా దర్శించవచ్చునని ఆ ఆలయపు పాలకమండలి ఓ నిర్ణయానికి వచ్చింది.,

కోటివరకూ పెరిగిన స్థలధరలను భరించలేక జనం ఉండడానికి గూడయినా ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు. ఈ లెఖ్ఖల్లో మధ్య తరగతుల జనులు ఏమైపోతారు. ఈ విషయం తిరుమల తిరుపతి దేవస్థానానికి తెలిస్తే వారెంతగా పలుకులను ప్రతిధ్వనిస్తారో! ఇప్పటికే తిరుమలలో లక్ష ఒక లెఖ్ఖలోది కాదు. అన్నవరం, శ్రీశైలం వంటి ప్రముఖ దేవస్థానముల దర్శనం, దేవస్థానం రుసుములను, వంద, రెండువందల శాతం పెంచారు. దైవదర్శనం కూడా దుర్లభమైతే, చర్చిలు, మసీదులంటూ భక్తులు దారితప్పుతారేమో! నాస్తికులవుతారేమో! ●

Beautiful City - Beautiful Hotel

DO NOT MISS



Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

# నీలి వంకాయ వర్ణంలో అనేక కూర, పండ్లు కాయలు







నీలి వంకాయ వర్ణంలో అనేక కూర, పండ్ల, కాయలు వస్తున్నాయి. వంకాయ వంటి కూర వసుధనే లేదంటారు! నీలిరంగు వంకాయలను కస్తూరీ వంకాయలనేవారు. అవి గుండ్రంగానూ ఉంటాయ్, పొడుగ్గా తోటికూరకాడ మందం లోనూ ఉంటాయ్, నీలపు రంగు వంకాయ తెల్లని వంకాయ కన్నా, నిగనిగ లాడుతూ, నిగమాంత వేద్యునిగా ఉంటుంది. నీలిగగనం వన్నెవేఱు, నీలిసాగరం వన్నెవేఱు నీలమేఘశ్యాముని, రాముని నీలివర్ణం వేఱు. నీలాంబర పుష్పం నీలి వర్ణం వేఱు, నోరూరించే నీలి ద్రాక్షవర్ణం నలుపుకు దగ్గరగా ఉంటూ పులుపును పనుపున పెంచుకుని ఉంటుంది. అయితే ఇప్పుడు వాటిలోని తీపి గలవీ, గింజలు లేనివీ వస్తున్నాయ్.

ఇహ వంకాయదీ ఒకటేరుచి, ఆ రుచికి దీటయిని కూరలేనేలేదు. ముక్కలుగకోసి అల్లం, కారం పెట్టి వండినా, వేపుడు వేయించినా, కాయను నిలువునా నాలుగుగా చీల్చి ఉల్లిపాయ కారాలను కూరి ఉడకపెట్టి గుత్తివంకా కూరరుచికి మరొక రుచి సాటిరాదు. 'గుత్తి వంకాయ కూరోయ్ బావా, కోరి వండినానోయ్ బావా, అనే పాట అందరినోటాపలికేదే! మొగలాయీ చక్రవర్తి అక్బర్ గారు వంకాయకూరను కోరి కోరి వండించుకునే తినేవాడట, అతని ఆస్థానంలోని బీర్బల్ వంకాయి విశిష్టిత ఏమంటే, రుచికి రుచీ, ఆరోగ్యానికి ఆరోగ్యమే గాకుండా, ఏకాయగూరకూ లేని విధంగా దాని శిరభాగానికి కిరీటం ఉంది చూడండి. అది అల్లా యిచ్చిన గౌరవం అన్నాడని చెబుతారు.

గుత్తి వంకాయ కూర వండడం ఒక్క ఆంధ్రావాళ్లకే తెలుసు. మిగతా వాళ్లు హోటలు కాటరింగువాళ్లు తెలుగేతరులు వండుతారుగానీ, తెలుగమ్మలు వండిన రుచి ఆ గుత్తివంకాయ కూరకురాదు. అధునాతన కాలంలో నీలిరంగు వంకాయకు మంచి పేరు వచ్చింది. ఆ రంగులోనే అనేక కూరగాయలూ, పండ్లు ఆకుకూరలూ వచ్చాయ్ అందరూ వాటినే ఇష్టపడుతున్నారు. ఎక్కడ ఏప్రదేశానికి వెళ్లినా ఆరంగు వంకాయలు దొరుకుతున్నాయ్. ఈ నీలి రంగు వంకాయలో కళ్ళను జిగేల్ మనిపించే రంగు, చవులూరించే రుచీ, మించి ఆరోగ్యం ప్రసాదించే గుణం ఉన్నది. ముఖ్యంగా ఎరుపు, ఆకుపచ్చరంగుల్లోని కూరగాయల్లోలేని కొన్ని రకాల ఆంథోసైనిన్లు వీటిలో ఎక్కువగా కలిగి ఉన్నాయట అవి ఒకరకమైన వర్ణద్రవ్యాలు. ఇవి సన్‌స్క్రీనుగా పని చేస్తూ, మొక్కను సూర్య రశ్మిలోని అతి నీలలోహిత కిరణాల నుంచీ కాపాడుతాయి. ఇవి శక్తి వంతమై యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయ్ మానవ శరీరాన్ని రక్షిస్తాయి.

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**







ఆంథోసైనిన్లు వయస్సులో వచ్చే అనేక వ్యాధులు మీద పోరాడ తాయి. మధుమోహం, హృద్రోగాలు, జీవక్రియరూపాలూ, క్యాన్సర్ వంటి రోగాలను, బి.పి.ని నిరోధిస్తాయి. వంకాయ గుజ్జులలో ఉండేరుచినీ, పోషకాల్నేగాకుండా, తొక్కలో ఉండే ఆంథోనైనిన్లు కాన్సర్, వృద్ధాప్యం, నాడీ వ్యాధుల్ని తగ్గిస్తూందని అమెరికా వంటి దేశాల్లో పబ్బులో కలర్ కూరగాయల్ని, పండ్లనీ భోజన, ఫలహారాల ప్లేటుల్లోకి తప్పని సరిగా వేయాలని చెబుతున్నారు.

నీలి వంకాయ వర్ణంలోని కూరగాయల్లో పండ్లలో పేరొందిన నేరేడు అత్తిపండు, ద్రాక్ష, బిల్ బెరీ, రాసబెర్రీ, క్రాసమ బెర్రీ, ప్లమ్, వంటి పండ్లల్లో ఆంథోసైనిన్లూ టాటిన్, జియా క్సాంథిన్, రెస్వెటెట్రాల్, ఎలాజిక్ ఏసిడ్, క్యూయర్ సెటిన్, విటమిన్ సి. ఇవన్నీ పుష్కళంగా ఉన్నాయ్. కొలొస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. జీర్ణశక్తిని పెంచుతాయ్.


నీలివంకాయనూ, ఆ నీలివంకాయ రంగునూ వర్ణించాలంటే దివి భువిల విస్తీర్ణం చాలదు.

తెలుగు వాళ్లు **పోరా వంకాయ్** అంటూ హేళన చేస్తారు. కానీ వంకాయ ఏమనుకోదు. నిలువునా తరిగినా, అడ్డంగా కోసినా 'నీ ఆరోగ్యమే కావాలిరా! నీ నాలుకకు రుచి కలగాలిరా' అంటుంది. వంకాయకు జిందాబాద్ వంకాయ తిని టెం(తల)కాయలకు బలం తెచ్చుకోండి! ●

# తమిళనాడు ప్రభుత్వ చిహ్న రూప శిల్పి - తెలుగువాడు ఆర్.కృష్ణారావు

ప్రపంచంలో ఎక్కడ ఏ మూలంలో చూచినప్పటికినీ తెలుగువాడి హస్తవాసరాశితనం ఉంటుంది. చెన్నయ్ పుట్టడానికి తెలుగువాడే కారణం. చెన్నయ్ పెరుగుదనానికీ అప్పటి ఉమ్మడి రాష్ట్రపాలనగానీ, కార్పొరేషన్ మేయర్‌గానీ, డిప్యూటీ మేయర్‌గానీ, హైకోర్టు ప్రధాన న్యాయాధీశుడుగానీ, కార్పొరేషన్ కమీషనర్‌గానీ అందరూ పదహారుఅణాల తెలుగువారే! వారికి భాషాబేధము లేదు. ఉన్న ప్రదేశమును మాతృప్రదేశంగా, పరిసరములనుండు వారిని ఆత్మసంబంధీకులుగా భావించే సహృదయం మన తెలుగు వారిలోనే ఉంది. వారందిరితోనూ పాలు నీళ్ళుగా కలిసిపోతాం. ప్రపంచంలో తెలుగు వారు లేని ప్రదేశం లేదు. సూర్యకిరణం చొరబడిన ప్రదేశంలో కూడా వారు చొరబడి, రాళ్ళు రప్పలనూ సరిచేసి ఆవాసాలు చేసుకున్నారు. మరి కొన్ని భూములను చదునుచేసి పశువులను కట్టి, వాటి మలమూత్రాలనే ఎరువులుగా చేసి, విత్తులు నాటి ఆహార యోగ్యపంటలను తెలుగువారే పండించారు. బీడునేలలపై పచ్చ గడ్డిని పెంచి, కురిసిన వాన భూమిలోకి దిగి భూజలం పెరిగేట్టు, పచ్చికను పశువుల గ్రాసానికి ఉపయోగం అయ్యేట్లు చేసినదీ తెలుగువారు. ఆ గడ్డితో ఇళ్ళపైకప్పునూ, వెదురు వాసాలూ తడికలతో ఇళ్ళు నిర్మించి, మట్టిని బాగా త్రొక్కి వెదురుబద్దల తడికపై పూసి, ఆవుపేడతో అలికి, నేల ముగ్గు సున్నాలతో వెల్లలు వేసి వాసయోగ్యంగా ఉండే విధానం కనిపెట్టినది వారే! ఇంటి పైకప్పుకు. తాటి కొబ్బరి ఆకులు వేసి, ఎండుగడ్డిని పరచడమే గాకుండా తలుపులూ, ద్వారబంధాలకూ కిటికీలకూ కర్రను వృక్షపు మట్టలును వాడడం వారే మొదలుపెట్టారు. కాలం మార్పుల్లో మట్టితో చేసి కాల్చిన ఇటుకలనూ, పై కప్పుకు పెంకులను వాడుకలలోనికి తెచ్చారు. ఒక ఇల్లు కట్టాలన్నా, కొట్టాయం వేయాలన్నా ఎంతో మంది కావాలి. ఎంతో మంది నిపుణులు కావాలి. అలాటి నిపుణతను ఎన్నో శాఖల్లో కలిగి ఇళ్ళ నిర్మాణంలో, దేవాలయ నిర్మాణంలో గొప్ప గొప్ప నీతిమంతులైన పనిమంతులు తెలుగువాళ్ళలోనే కలరు. ఎన్నో రంగాలతో బాటు, శిల్పచిత్రరేఖా రంగంలో సుశిక్షితులై, తమ విద్యను పదిమందికి నేర్పి తమంత వారిని చేసారు. వారికి భాషా బేధం లేదు, ప్రాంత బేధం లేదు, మతబేధం లేదు. కులబేధం ఇసుమంత లేదు. ( ఈ రోగాలూ, తేడాలూ, బేధాలూ ఖేదాలూ రాజకీయ వాదుల ప్రసాదం)

ఆయన పేరు ఆర్.కృష్ణారావు. నెల్లూరు జిల్లాలోని 'తడ'లో 1915సం॥ములో జన్మించారు. తమిళనాడులోని తంజావూరులో కొంతకాలం చదువుకుని 1943 సం॥ము చెన్నయి వచ్చి చెన్నయ్‌లోని ప్రభుత్వ చిత్ర కళాశాలలో ఐదేళ్ళ చిత్రకళ చదువును మూడేండ్లలోనే పూర్తిచేశారు. ప్రచార విభాగంలో కొంతకాలం పనిచేసారు. గుడియాత్తంలోని బట్టలమిల్లులో చీరలకు డిజైనింగు వేసే పనిలో చేరారు. కృష్ణారావులో మంచి సృజనాత్మకపు కళ ఉన్నదని మద్రాసు ప్రభుత్వం గుర్తించింది. అప్పటి ప్రభుత్వం వీరిని ప్రభుత్వ ఆర్ట్సుకళాశాలలో ప్రిన్సిపాల్‌గా నియమించింది. పిదప కొన్నాళ్ళకు కుంభకోణంలోని ప్రభుత్వ చిత్రకళాశాలకు ప్రిన్సిపాల్‌గా బదిలీచేసారు. మళ్ళీ 1972 సం॥ములో మద్రాసులోని కళాక్షేత్రలోని చిత్రకళా శాఖకు బదిలీ చేస్తూ డైరెక్టర్‌గా నియమించారు.




1949 సం॥ములో మద్రాసు ప్రభుత్వం కృష్ణారావులో చిత్రకళా నిపుణతను గ్రహించి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ చిహ్నమును గీసియివ్వమన్నది. ఆయన 'మోనోగ్రామ్' రూపొందించి యిచ్చారు. ఈ చిహ్నం (మోనోగ్రామ్) ఎంతోమంది ప్రశంసలను పొందినట్లే, మరెంతో మంది విమర్శలను గురిగాక తప్పలేదు. ఈ చిహ్నం మధ్యలో ఉన్నది శ్రీ వళ్ళిపుత్తూరులోని గోదాదేవి ఆండాళ్ అమ్మవారి గోపురమని భావించారు. నిజానికది మదురైలోని మీనాక్షి అమ్మవారి 'పశ్చిమ దిశపు గోపురం' అని ఎవరూ గ్రహించలేదు. కృష్ణారావు గారొక తమిళ పత్రికతో మాట్లాడిన గోష్టిలో మధురై మీనాక్షి ఆలయపు పశ్చిమ గోపురమనీ, 14వ శతాబ్దంలో ఆ ప్రాంతమునేలిన పరాక్రమ పాండ్యరాజు నిర్మించారనీ, ఆ రాజు విగ్రహం కూడా 'స్పక్కో' అని చెప్పబడే శిల్పకళా రూపంలో చెక్కబడి ఉందనీ, ఈ గోపురం తొమ్మిది అంతస్థులూ సత్యం, ధర్మం, విజయాలకు చిహ్నమనీ, అందుకే ఆ గాలి గోపురం చిహ్నాన్ని తమిళప్రభుత్వం చిహ్నంగా ఎన్నిక చేసానని చెప్పడంతో ఆ దుమారం సమసి ఈయన ప్రతిభకు ప్రచారం లభించింది. తరువాత ఆయన తమిళనాడు రాఫిల్‌పై చిహ్నమును కూడా గీసి యిచ్చారు. అలా అలా ఆయన మదురై మీనాక్షి ఆలయం, తంజావూరులోని బృహదీశ్వరాలయం, శ్రీవల్లి పుత్తూరు ఆలయం, గోదాదేవి ఆలయం, కాశీ విశ్వేశ్వరాలయం- ఇలా ఎన్నో ఆలయాలు కృష్ణారావు కుంచెద్వారా రూపులు దిద్దుకున్నాయ్. ఇతర ఆలయ ప్రవేశ ద్వారాలను కూడా ఆయన చిత్రించారు. తమిళనాడులోని పశు సంపదపై చిత్రాలు గీసారు. చెన్నయ్‌లోని మోడ్రన్ ఆర్టు గాలరీ, ఢిల్లీలోని లలిత కళా అకాడమీ, ఇలా ఎన్నో 'ఆర్టు' గేలరీల్లో, విదేశాల్లో ఆయన బొమ్మలు ఉండడం, ఆయన కళా విశిష్టతను ఎందరో కొనియాడడం, బిరుదిలివ్వడం, పురస్కారలివ్వడమే గాకుండా రాష్ట్ర చిత్ర కళాకారుల సంఘం, అఖిల భారత చిత్ర కళాకారుల సంఘం గౌరవించడం 1999లో అప్పటి భారత ప్రధాని చంద్రశేఖర్ చేతుల మీదగా సత్కారం, 1995లో కంచి శంకర పీఠం వారిచే 'కళాభూషణ్' సత్కారం ఎన్నో ఎన్నో గౌరవాలు జరిగాయి. అందుకే చేయెత్తి జైకొట్టు తెలుగోడా గతమెంతో ఘనకీర్తి కలవోడా! ●

*Compliments from*
**Sri Krishna Bhat**
When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

వేల రామాయణ శ్లోకాలను గానం చేసిన శ్లోక గానకోకిల

# ద్వారం లక్ష్మి!



శ్రీరామ శబ్దం వింటుంటూనే ఒడలు పులకరిస్తుంది. రామసంకీర్తనం, అందునా వాల్మీకి రామాయణం శ్లోకం వింటూ స్వరలయ బద్ధంగా వీణపై గానీ, వాయులీనం (ఫిడేలు), తంబురనుగానీ మీటుతుంటే అంతరంగ తంతులను మీటినట్లు రస రమ్య రంగంగా ఉంటుంది. రామాయణము గ్రంధరచన చేసినవాడు వాల్మీకిని కవికోకిల అంటారు. ఆ కవికోకిలను స్పందింపచేసినవాడు నిరంత హరినామ స్మరణం చేసే నారదులవారు. శ్యామల వర్ణపు కోమల హృదయుడు, గురితప్పని కోదండం పట్టిన కోదండరాముడు నాయకుడు. భూజాతగా భువనైక సుందరిగా రాగ, అనురాగ, త్యాగభోగగా రమాంశతో పుట్టిన సీత మరో వసుదైక సుందర సౌమనస్క, ఆ దంపతులకు కలిగిన బుజ్జి బుజ్జి బాబులు లవకుశులు వారి ముందే పాడి నవరసాను భూతులు కల్గించిన 'రామగానం' ఎవరి హృదయాన్ని స్పందింపచేయదు, రంజింపచేయదు! వెండితెరమీద వినుడు వినుడు రామాయణగాధ వినుడీ మనసారా' అంటూ పాడుతుంటేనే పరవశించి పోతాం, అలాంటి వాల్మీకియనే కవితాకోకిల కలం నుండీ వెలువడిన శ్లోకాలను వింటుంటే అధరం మధురంగా ఎలాటి మధురిమలు చిలకరింపచేస్తుందో వర్ణించగలమా. అందునా వాల్మీకి రచించిన 24 వేల శ్లోకాలను ఎవరు పాడగలరు! ఎవరికంత శక్తి ఉంది! ఆ శక్తి, రాగసుధారసపానశక్తీ, ఆసక్తీ, ఆచరణలో పెట్టి, ఆలాపిస్తున్న తెలుగు ఆడబిడ్డ ఒక్క ద్వారం లక్ష్మికి మాత్రమే ఉందని తెలిసి, ఆమె తిరుపతి సంగీత సభల్లో కనిపించి, మాట్లాడినపుడు పులకరించి పోయాను. ఎం.ఎస్.సుబ్బలక్ష్మి తరువాత సంస్కృత శ్లోకాలను సంస్కృతీ పర రసరమ్యంగా ఆలపించిన గాయనీ మణులను నేను చూడాలేదు, వినాలేదు. ఇలాటి విశిష్టగానం చేసిన వారెవరూ గతంలో లేరు. విజయనగరంలోని ప్రఖ్యాత వాయులీనం విద్వాంసులు ద్వారం వెంకటస్వామి నాయుడుగారి మనుమరాలే ఈ ద్వారం వి.జె.లక్ష్మి. పద్దెనిమిది సంవత్సరాలు వయసులోనే విజయనగరం సంగీత కళాశాలలో సంగీతా చార్యిణిగా పనిచేసిన ఘనత లక్ష్మికే దక్కుతుంది. చిన్నతనం నుంచీ హిందూస్థానీ, కర్ణాటక సంగీతాల్లో పట్టభద్రురాలై రెండు పి.హెచ్.డిలు చేసిన ఘనత కూడా లక్ష్మిదే. ఆమె వద్ద ఆమె వయసు కన్నా పెద్దవారందరకూ శుశ్రూష చేసారు. సంగీత బోధన ఆమె వృత్తి, ప్రవృత్తిగా మారిపోయింది. పరిపూర్ణ అంకిత భావంతో బోధనా వృత్తిలోనే ఆమె పేర్గాంచడంతో తిరుపతిలోని పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయ సంగీత విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భగవంతుణ్ణి సేవించ డానికిగానీ, ఆత్మానందం పొందడానికిగానీ పరులను ఆనందింపచేయడానికిగానీ సంకీర్తన ప్రధానం. మన దేశంలో ఆది సంగీతాచార్యునిగా త్యాగరాజ స్వామిగారినే చెప్పాలి. ఆయన కోదండ రాముని అంకితభక్తితో శ్రీరామచంద్రునిపై వేలకొలదీ కీర్తనలు రచించి, రాగ తాళములు కట్టి ఆయనే పాడారు. ఎందరు పేరొందిన వాగ్గేయకారు లున్నప్పటికినీ త్యాగరాజస్వామి వారికున్న ప్రత్యేకత, విశ్వవిఖ్యాతత మరొకరి లేదంటే ఆశ్చర్య పడవలసిన అగత్యత లేదు. ఆయనకు శ్రీరామ సాక్షాత్కారమయి ధన్యుణ్ణి చేసింది.

ద్వారం లక్ష్మి విషయానికివస్తే, వాల్మీకి రామాయణంలోని ఇరవైనాలుగువేల శ్లోకాలనూ అంకిత భావంతో అవలీలగా గానం చేసే శక్తిని, కోదండ రాముడే ప్రసాదించి, కొండంత అండగా నిలిచాడేమోననిపిస్తున్నది. ఇది సాధారణ గాయకులకు అలవడే శక్తి కాదు. ఇది వారి వంశాను పారంపర్య సంగీత విద్వాంసుల కుటుంబమే కారణమై ఉంటుంది.

రామనామంతో కర్ణాటక సంగీతం విశ్వవ్యాప్తం కావడానికి త్యాగరాజులవారే కారణం! త్యాగరాజుల వారు విశ్వం మెచ్చే వాగ్గేయకారుడవడానికి రామానుగ్రహమే కారణం. కబీర్‌గానీ, తులసీదాసుగానీ, కంచర్ల గోపన్న (రామదాసు) గానీ విద్వాంసులైన భక్తులు కావడానికి శ్రీరామనామమే శరణ్యమైంది. భగవంతుడు సంగీతప్రియుడు. భక్తిరసాన్ని నవరస సంగీతంతో కలిపి సంకీర్తనం చేసిన వారికి దైవసాక్షాత్కారమవుతుంది. అయితే భక్తి ఉంటే చాలదు. మంచితనం ఉండాలి. హృదయ నిర్మలత్వం ఉండాలి. పదిమందికి సంగీతము బోధించాలలనే భావం ఉండాలి. లక్ష్మియని ఏ ముహూర్తంలో పేరు పెట్టారో గానీ ఆమె సంగీతలక్ష్మిగా సౌజన్య స్వరలక్ష్మిగా దీన జనుల సేవలు కూడా చేస్తూంది. తిరుపతిలోని తారక రామాప్రాంగణం (గౌండు)లో 80 వేల మంది పిల్లలతో భక్తి గీతాలు పాడించిన కీర్తి ఆమెకే దక్కింది. నిజానికది తన జీవితంలో మంచి మలుపే ఏమో. పద్మావతీ మహిళా విశ్వకళా పరిషత్తు పూర్వ ఉపకులపతి శ్రీమతి గీర్వాణి పర్యవేక్షణలో వాల్మీకి రామాయణ 24 వేల శ్లోకాలు ఆలపిస్తున్నాను. వీటి అర్ధభావాలను పండితులు సమకూరుస్తున్నారు. తిరుపతి సంస్కృత విద్యాలయం తనకు మార్గదర్శకంగా ఉన్నది. పద్నాలుగు భారతీయ భాషల్లోనే గాకుండా, ఫ్రెంచి, జర్మను, స్పానిష్ వంటి విదేశ భాషల్లో కూడా పండితులు తాత్పర్యాలు రాస్తున్నారు. ఇవన్నీ ఇంటర్నెట్టుకు అనుసంధానం కానున్నాయ్. అందనివారికి సంగీతం అందివ్వాలనినా, ఆనందింపచేయాలన్న తపనే తనకు ఎక్కువగా ఉందంటుందామె. వృద్ధుల శరాణాలయముల్లోనూ, బాలనేరస్థుల శిక్షణాలయాల్లోనూ సంగీత కచ్చేరీలు చేసాను. వాళ్ళ ఆనందం ఏమని చెప్పను. నువ్వు నా కూతురువనీ, నువ్వే నా అమ్మవనీ అంటున్నప్పుడు నా రెండు కళ్ళు ఆనంద, ఆవేదనలతో జలదరించిన సంఘటనలెన్నో నన్ను స్పందింపచేసాయ్. అమెరికాలో సంగీత కచ్చేరీ చేస్తున్నపుడు ఒక ఉన్నతాధికారి నా వద్దకు వచ్చి, తిరుపతిలో జరిగిన బాలల బృందగానంలో తాను పాల్గొన్నానంటూ వేదిక దగ్గరకు వచ్చి చెప్పడంతో ఎంతో ఆనందం కలిగింది. మలేషియాలో కచ్చేరీ చేస్తున్నప్పుడు ఒక సన్యాసిని నా సంగీతానికి మురిసిపోతూ, నాతోబుట్టువులా ఉన్నావమ్మా అంటూ, సర్వసంగపరిత్యాగిని – నాకెందుకు అమ్మా అంటూ చేతిలోని నగల మూట నాకివ్వబోయింది. ఇలాంటి అనుభవాలు కొల్లలు.


ఇహ రామాయణ శ్లోకాల విషయంలో బాలకాండ ఆలపిస్తూ రాముని జననం, ముగ్గురు తల్లుల ముద్దుబిడ్డడుగా శ్రీరాముడు, అతని తమ్ముళ్ళు భరత, లక్ష్మణ, శతృఘ్నులను గూర్చి ఆలపిస్తున్నపుడు దశరథ కుమారులైన రామ, లక్ష్మణ, భరత, శతృఘ్నులు తన కళ్ళముందే కదలాడేవారు. ఇంతకన్నా మించిన అదృష్టముంటుందా? రామాయణ శ్లోక ఆలాపనమే నన్ను మంచి పథంలో నడిపిస్తూంది. ఇదంతా మా అమ్మ ఆశీస్సూ, స్ఫూర్తీ! సంగీతం అందరికీ పంచాలన్న అమ్మ లక్ష్యం నెరవేర్చడం నా ధ్యేయం అన్నది ఆ పాలబుగ్గల, పరువపు నవ్వుల లక్ష్మి. ఆమెకు శుభాశీస్సులు. ●

**SRI RAJARAJESWARI JEWELLERY**

**The Oldest Jewellery Shop in Pondy Bazaar**

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*




# మట్టి వినాయకుడికి జయమగు గాక

## మూషికవాహనా! మునిజనవందితా! నమో నమః!

హైదరాబాదు నగరంలో వందలాది ప్రదేశాల్లో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయడం, వందల కొలదీ కిలోల లడ్డూను వినాయకుని నివేదనం చేసి, వేలంలో వేలకొలదీ రూపాయల్లో విక్రయించడం, సంవత్సర సంవత్సరాలుగా సాంప్రదాయం అయిపోయింది. కుడుములూ, ఉండ్రాళ్ళూ, కొబ్బరిపూర్ణపు (తీపి పూర్ణపు బూరెలంటారు) జిల్లేడికాయలు గరికిపోచకూ సంతృప్తిపడే వినాయకునికి ఈ లడ్డు ప్రసాదం విచిత్రమైతే, కాంగ్రెసు, తెలుగుదేశం, బి.జె.పి, వై.యస్సార్ కాంగ్రెసు కార్యాలయాల్లో నాయకులు భక్తి ప్రపత్తులతో పూజలు చేయడం ఆనందాయకంగా ఉంది. కానీ వీరెవ్వరూ, క్రైస్తవ, ముస్లిము మైనారిటీలపై గల ప్రేమను హిందువులపై చూపించరు. హిందూ దేవాలయములపై పెత్తనం వహించి, దేవాలయ ద్రవ్యాన్ని తినడం తప్పుగా భావించరు. ఎంతోమంది ఉద్యోగులను ఆలయాల్లో నియమించి ఆలయ సొమ్మును తినడమేగాకుండా, అక్కడ అన్యమత ప్రచారం జరుగుతూంటే నిరోధించరు సరికదా నిరసించరు.

ఒకప్పుడు వినాయక చవితికి మట్టిగణపతినే ప్రాణప్రతిష్ఠ చేసి పూజించి నిమజ్జనం చేసేవాళు. మట్టితో చేసి మళ్లీ మట్టిలోనే కలిపివేసే ఈ పద్ధతిలో సృష్టి రహస్యం ఉంది. ప్రకృతిలో సృష్టి, లయ రెండూ సర్వసాధారణమేనన్నమాట. కొన్ని ప్రాంతాల్లో లోహ లేదా రాతి వినాయకుడిని పూజించి శాస్త్రోక్తంగా నీటిలో ముంచి తీసేవారు. బాలగంగాధర్ తిలక్ 1893లో దీన్ని జాతీయ పండుగగా నిర్వహింపచేసారు. ఆంగ్లేయుల్ని తరిమికొట్టాలంటే అంతా సమైక్యంగా ఉండాలి. అగ్రవర్ణాలు, దిగువ వర్ణాల మధ్య ఐక్యత కోసం పుణె, బొంబాయి వీధుల్లో మండపాలు నిర్మించి భారీ విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించేవారు. అక్కడ పేదా సాదా తేడా ఉండేది కాదు. అందరూ ఉత్సాహంగా పాల్గొనేవారు.

దేవుడిని ఆర్తిగా కొలవాలే కానీ ఆడంబరంగా కాదు. అందుకు పాస్టర్ ఆఫ్ పారీస్‌తో భారీ విగ్రహాలు అవసరం లేదు. పచ్చని పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన కర్తవ్యం. ఈ గాలీ, ఈ నేలా ఈ నీరూ మన వారసత్వ సంపద. ఇవి స్వచ్ఛంగా ఉండాలి. అప్పుడే ఆరోగ్యం కలుగుతుంది. **సర్వేజనా స్సుఖినోభవంతు!**



## పర్వదినాలనందే పండుగ జరుపుతాం!


ప్రకృతి పరిభ్రమణ పరిణామాల్లో ఉండే దివ్యశక్తిని గ్రహించి, ఆ శక్తిని మనుజశక్తిలో నింపుకుంటూ, మనసునూ మనుగడనూ శక్తి సంతోషాలు నింపడానికే ఈ పండుగలను మహర్షులు నిర్ధారించారు. పృధ్విని తల్లిగానూ, ఆకాశాన్ని తండ్రిగానూ ఆర్ష సంస్కృతి సంభావించింది. పృధ్వి మనకు తల్లిలా సర్వమూ యిచ్చి పోషిస్తున్నది. ఆకాశం ఆ పుడమితల్లికి ఆ సామర్థ్యాన్నిచ్చి సఫలత చేకూరుస్తుంది. నింగీ నేలలకు మనము ఎప్పుడూ కృతజ్ఞులమై ఉంటూ, సహజప్రకృతిలోని సర్వ ప్రాణులనూ (వీటిలో వృక్షజాతులు పశు, పక్షి జాతులు కూడా చేరతాయి) సహృదయంతో పరిరక్షించిననాడు జల, వాయు, అగ్ని ఆకాశమునుండీ ఏ సంక్షోభములు సంభవించవు. నింగి నుండీ కురిసే వర్షములు, జ్యోతిర్మండల కాంతి, సూర్యభగవానుని ప్రాణశక్తిని భూవాసులు తప్పక గ్రహిస్తారు. సూర్యభగవానుడే మనకు ప్రత్యక్షరాజు. ఆయన కారణంగానే సర్వజీవరాశులకు శక్తి కలుగుతుంది. ఆ శక్తితో ఉత్సాహం పెల్లుబుకుతుంది. వివిధ రకాల జీవరాశుల్లో ఆశ, ఆనందం చిగురుస్తూ ఉంటుంది. ఒక్కరోజు ఆకాశరాజు సూర్యుణ్ణి పంపకపోతే ప్రకృతి అంతా అంధకారమే అలుముకుంటుంది! జీవచైతన్యం సంభిస్తుంది! అందుకే ఆయన్ను లేవగానే **శ్రీ సూర్యనారాయణా, వేదపారాయణా, లోకరక్షామణీ, ఆత్మరక్షామణీ, నమోపాపశిక్షా, నమోవిశ్వకర్తా, నమోదేవతా చక్రవర్తీ** అని ప్రార్థిస్తూ, ఏ జీవరాశికి హాని తలపెట్టకుండడమే జీవ వైవిధ్య మనుగడ జరుగుతుంది లేకుంటే ఉపద్రవాలనే చవిచూడాల్సివస్తుంది.

## 'ఈగ గణపతి ఏ(విటండీ! విఘ్నరాజునిలా తయారించి అవమానించవచ్చా!

### ఈగ గణపతా శ్రీకాళహస్తిలోనా! శివశివా -

ఇటీవల కొన్ని క్షేత్రాల్లో వినాయక పీఠాలను నెలకొల్పి 'ఈగ' ఆకారంలో వినాయకుణ్ణి ప్రతిష్ఠించడం, పత్రికలు ఏదో ఘనమైన విషయంగా పత్రికల్లో ప్రచురించడం, అలా 'ఈగ' వినాయకుణ్ణి చేసిన చిత్రకారుని ఫోటో ఏదో ఘన కార్యం చేసినట్టు భావించడం, ఎంతోమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసింది. ఇలా మరో మతదేవుణ్ణి చిత్రిస్తే నిలువునా చిత్రవధ చేసేవారు.








తెలుగులో ఎందరో సాహిత్యవేత్తలు, ఎంతో సాహితీ సంపదను పదహారువేల రసాల్లో అందించి యిచ్చారు. ఈ సాహిత్యం మనకు తరగని సంపద, చెరగని స్మృతి. కాగితాల మీద ఉన్ననూ లేకపోయినను, కన్ను తెరిచినా, కనులు మూసినా మెరుస్తుంది. 'స్త్రీ' సౌందర్య స్వరూపిణి, కమనీయ అనురాగమణి అమృతం పంచే అమృత కళశం ఆమే వద్దనే ఉన్నాయ్. అమ్మగా, చెల్లిగా, చెలియగా, కుమార్తెగా, మనుమరాలిగా– ఎన్నో రూపాల్లో స్త్రీ తన అనురాగాల్ని ప్రస్ఫుటింపచేస్తుంది. ప్రకృతే సౌందర్యాన్ని ఆరాధించడం నేర్పింది. ప్రకృతీ ఒక 'స్త్రీ'!. 'స్త్రీ' అయిన ప్రకృతి మాత ఎన్నో సహజ సౌందర్యాలను సృజించి వాటన్నిటిని సంగమింపచేసి, 'స్త్రీ'లో నిక్షిప్తం చేసింది. మనిషి సౌందర్యారాధకుడు కావడానికీ, సౌశీల్యుడూ కావడానికి 'స్త్రీ' యే కారణం. కుటిల స్త్రీల కన్న కులీనస్త్రీలే మిన్నయనీ, ఆ మన్నన గల స్త్రీలు మనదేశంలోనే ఉన్నారనీ, మనకు గల పంచమాతల చరిత్రలు చెబుతున్నాయ్.

అది ఓ చిన్న కావ్యం. అది ప్రేమకు సంబంధించిన శృంగార కావ్యమే! కానీ సంయోగ, వియోగాలేగాక, కరుణా శాంతరసాల హృదయ సంగమంగా ఆ కావ్య రచయిత చిత్రణ చేశారు. ఆయన పూర్వాశ్రమంలో తల్లావఝ్ఝుల శివశంకర శాస్త్రి. వారిది పండితవంశం. సామాన్య వైదిక బ్రాహ్మణ కుటుంబంలో కృష్ణ శాస్త్రిగారి కుమారునిగా, మంగళగిరి సమీపంలో 'కాజ' (గుంటూరు జిల్లా) గ్రామమున 1892 సం॥ జూన్ 12వ తేదీన జన్మించారు.

గుంటూరులో పేరొందిన జగద్గురువులు శ్రీశ్రీ కళ్యాణానంద భారతీస్వాముల వారి వద్ద సంస్కృత వ్యాకరణము, తర్కశాస్త్రములను అభ్యసించడమే గాకుండా, హిందీ, ఉర్దూ, బెంగాలీ, కన్నడం, ఆంగ్లం, జర్మను, ఫ్రెంచి భాషలను అధ్యయనం చేశారు. తెలుగు, సంస్కృతం, ప్రాకృతంలో అంతకుముందే ప్రావీణ్యం పొందినవారు! పన్నెండవ ప్రాయంలోనే కవిత్వం చెప్పిన అనుభవం పునాదిగా ఉన్నది. శ్రోత్రియ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినప్పటికినీ అభ్యుదయ భావాలుగల వ్యక్తి, అట్టడుగనున్న వర్గాలకు సేవ చేయాలన్న సేవా భావం వారిలో ఉండడంతో, దేశానికి స్వాతంత్ర్యం రావడానికి పూర్వమే 1919 సం॥ములో సాహితీ సమితిని స్థాపించడమే గాకుండా సపాహితీ, సఖి అనే రెండు సాహితీ పత్రికల్ను నడిపారు. 1934సం॥ములో నవ్యసాహితీ పరిషత్తును ప్రారంభించారు. వారు రచించిన వ్యాకరణ దర్శనము అనే గ్రంథం ఎంతో విశిష్ఠమైనది.

## ఆరోజుల్లోనే హరిజన ఆశ్రమం!

1920సం॥ములో గుంటూరులో హరిజన ఆశ్రమం స్థాపించారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని 1930, 1932 సం॥ములలో రెండు పర్యాయములు రాజకీయ ఖైదీగా జైలు శిక్షననుభవించారు. ఆయన జైలులో ఉన్నప్పుడు ఖైదీలకు సత్య, ధర్మ, శీల సంస్కృతితో బాటు, సంస్కృతం, హిందీ, బెంగాలీ భాషలను నేర్పారు.

**లోకంలో బ్రాహ్మణులను ఆడిపోసుకోవడం హెచ్చుగా ఉన్నది కాని, బ్రాహ్మణులే ఆనాడు హరిజన సంక్షేమకులైనట్లు జాషువా కవిచే ప్రశంసింపబడ్డారు. ఆ కాలంలో గోపరాజు రామచంద్రరావుగారు హరిజన యువతినే పెండ్లియాడారు. వారితో జాషువా వియ్యమందినట్టు కూడా ఓ మిత్రుడు చెప్పడం జరిగింది. విశ్వనాధ సత్యనారాయణ వంటి కవులు జాషువాను సత్కరించారు.**

వారి షష్టిపూర్తి సందర్భంలో జరిగిన సభలో శివశంకర స్వామి (సన్యాసం పొందిన నామం) ని మహోపాధ్యాయ, సాహిత్య సామ్రాట్, కవిసార్వభౌమ అనే బిరుదములెన్నో ప్రదానం చేసినట్లు స్నేహితులు చెప్పగా విన్నాను. సుప్రసిద్ధ జాతీయ కవి రాయప్రోలు సుబ్బారావుగారు శివశంకర శాస్త్రిగారిని ప్రశంసిస్తూ చెప్పిన హృదయ పరవశ పదాలు (పద్యాలు) నన్ను హత్తుకొనుటయే ఈ వ్యాసానికి ప్రేరణ యిచ్చింది. సమాజానికి సేవ చేయాలనెడి భావం తెలుగు కవుల్లో, పత్రికా రచయితల్లో ఎక్కువగా ఉండేదని చెప్పడానికెంతో గర్విస్తున్నాను. అశ్లీల వార్తలు ఆనాటి పత్రికల్లో ఉండేవి కావు. ●

వేద వాఙ్మయంతో ప్రారంభమైన సంస్కృత సాహిత్యం జగతి కల్యాణానికి అంకితమై భారతీయ సంస్కృతిని తీర్చిదిద్దింది. విశ్వకుటుంబ భావనను మానవ జాతిలో కలిగించి సమాజంలో వారివారి ధర్మాలను వారు నిర్వహిస్తూ సమభావంతో ఆనందమయ జీవితం గడపమన్నది సంస్కృతసాహిత్యం ద్వారా మనజాతికి లభించిన వారసత్వా సారస్వతాలు ఎన్నో ఉన్నా అందులో ఆశ్రమధర్మం ఎంతో విశిష్టమైంది.

**స్త్రీకి అత్యంత విలువలిచ్చినది భారతీయులే!**

ఆశ్రమధర్మ నేపథ్యంలో మానవ జీవితానికి ఇతర దేశాల్లోగాని వారి సంస్కృతుల్లో గాని ఎక్కడా లేనటువంటి భాష్యాన్ని మన సాహిత్యం చెప్పింది. ఒకే భార్య, ఇరువురిదీ ఒకే మాట! ఒకరినొకరు అనుసరించుకు నడిచే అనురాగబంధాన్ని అరమరికలు లేకుండా పెంపు చేసే విధానం, పిల్లల్ని సక్రమమార్గ వ్యక్తులుగా తీర్చిదిద్దేది వారే! భారతీయ జీవన విధానంలో మొదటి ఆశ్రమం బ్రహ్మచర్యం. ఉత్తర జీవితానికి కావలసిన జ్ఞానాన్ని విజ్ఞానాన్ని గురుకుల విద్యలో ప్రతివాడూ సంపాదించుకోవాలి. అధ్యయం పూర్తయిన తర్వాత గురువు అనుమతితో బ్రహ్మచర్యాశ్రమాన్ని వదలి గృహస్థాశ్రమంలో ప్రవేశించాలి.

ఆశ్రమములన్నింటిలో గృహస్థాశ్రమం చాలా ముఖ్యమైనది. ఎందువల్లనంటే ఇతరాశ్రమల్లో ఉన్న వారినందరిని ఆదరించి, ఆశ్రయమిచ్చి పోషించవలసింది గృహస్థాశ్రమంలో నున్నవాళ్లే! మహాభారతం ఇదే బోధించింది:

**వయాంసి పశవశ్చైవ భూతాని చ జనాధిప ।**
**గృహస్థైరేవ ధార్యంతే తస్మాచ్ఛ్రేష్ఠో గృహాశ్రమీ ॥** (మ.భా.శాంతి. 23.5)

పక్షులు, పశువులు, మానవులు గృహస్థుల చేతనే పోషింపబడుతున్నాయి. కనుక గృహస్థాశ్రమం ఇతర ఆశ్రమాలన్నింటికంటే ముఖ్యమైనది.

**"కన్నెచెక్కిళ్ళలో కవియు రంగులు తీసి**
**చిఱు సిగ్గురూపాలు చిత్రించు నెఱజాణ!**
**సోదరీ సుస్నేహ సుఖరక్త బంధాల**
**ప్రేమ సాధన సిద్ధి గామించు శుభశాలి!**
**ప్రాణేశ్వరీ పాదపద్మ చక్రము పొంత**
**ఆనంద సూత్రార్థ మన్వయించు తపస్వి!**
**కవి యౌను, కవి లేక, కథలేక కళలేక**
**ఈ యాత్ర ఏ తీరు తీయమోయి కవీంద్ర!**
**రజని సందిలి వీడి రాలేక రాలేక**
**వెనుక ముందాడేటి విరహగంధ వహుండు!**
**నిండు రెక్కల క్రింద నిదురించు నెలకూన**
**లను లేప, పాడేటి నునుపుల్గు బాలెంత!**
**తూర్పు వాకిలి ముందు తొగరు వెన్నెల నూలు**
**అలవోక వడికేటి అరుణాంశుక కుమారి!**
**నీ స్వప్న నగరాల, నీ పచ్చ వాకిండ్ల**
**నవదరించు రుచుల్ శివశంకర కవీంద్ర!**

# ఒక్కరే, ఒకరై ఉండి వేంకటేశ్వరస్వామికి ఆస్తి వ్రాసి యిచ్చిన బంగారు కాంచన!

## కాంచన, కాంచనమే! ఈ కాంచనకు సరితూగగల తారలే లేరు!

## వర్థిలమ్మా! వర్థిల్లు! వెయ్యేళ్ళు వర్థిల్లు!



పెద్దవాళ్ళు దీవించే తొలి దీవెన! శ్రీరామరక్ష వెయ్యేళ్ళు వర్థిల్లు – అనే దీవెన దివ్య దీవన!

అందం ఉంది, అందానికి తగిన వినయం ఉంది. తెలుగులో సుందరి, త్రిలోక సుందరి అనిన అతిశయోక్తి లేదు. తెలుగు, తమిళ సినిమా పత్రికా రచయితగా అభిమానులందరిచే, రజితోత్సవ సత్కారములు పొందినా, రాజ్‌బాబుచే 'మంచికి నీరాజనం' పేరిట 'నభూతో న భవిష్యతి' అన్నట్టు యావచ్ఛిత్ర సీమా సత్కరించి, అందరు హీరోలూ (ఏ ఎన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ ప్రభృతులు) కథానాయకుడిలా, గళానాయకుడు పద్మశ్రీ మేటిగాన ఘనాపాటి ఘంటసాల వేంకటేశ్వరరావు, సినిమా రంగ తొలి పద్మశ్రీ కథానాయకుడూ గాయకుడూ చిత్తూరివి. నాగయ్య వంటి అతిరథ మహారధులు సభకు విచ్చేసి, అందరి అభిమానుడనైనప్పటికినీ అందాల అపురూప తార కాంచన ముఖాముఖీ పరిచయం పొందలేదేయని బాధపడుతూ ఉండేవాణ్ణి. ఆ పాలబుగ్గల పసిడితార కాంచన కాంచనమని తెలుసు. మానసరోవరమంతటి ప్రశాంతత ఆమె మోమున వికసించినా గృహంలో మాత్రం గ్రహదోషమో ఏమో సుఖశాంతులను ఆమె పొందలేదు. కన్నవారే పెరవారలై ఆమె సంపాదనను అంగుడు లేకుండా తినేసారు. చివరకు పెళ్ళి చేసుకోవడానికి కూడా వారు అవకాశం లేదు. ఇలాటి నరక జీవితం అన్యులు భరించలేరు. ఆమె సక్కుబాయిలా భరించింది, శకుంతలలా వడుదుడుకులు బండి నడిచింది.

1980 సం॥ము నాటికి ముందు కాంచన తమిళ తెలుగు సినిమా రంగముల్లో అత్యంత రూప సౌందర్యం కల అందాల తార. రంభ, ఊర్వశి వంటి అప్సరసలు అందం కాంచన ముందు బలాదూరనే చెప్పాలి. 'పెళ్ళి చేసి చూడు'లో చెప్పినట్లు 'ఊర్వశివా, అందాల ప్రేయసివా' – అని ఆమె ఒక్కరినే సంబోధించాలి.

దర్శకుడు సి.వి. శ్రీధర్ విమానంలో ప్రయాణిస్తూ, ఎయిర్‌హోస్టస్‌గా ఉన్న ఆమెను ఆకాశయానంలోనే చూసాడు. అప్సరసలు కూడా ఆకాశంలోనే విహరిస్తూంటారు! వెంటనే ఆయన నువ్వు నా సినిమాల్లో నటిస్తావా – యని అడిగి సమ్మతింపచేసి – 'కాదలిక్క నేరమిల్లై' (ప్రేమించడానికి వ్యవధి లేదు అని అర్థం వచ్చే) తమిళ సినిమాలో నటింపచేసాడు. దివి నుంచీ భువికి దిగి వచ్చిన భువనైక సుందరిగా రాణించింది. ఆమెకు అందరూ బ్రహ్మరథం పట్టారు. అలవోకగా వచ్చిన ఈ అందాలరాణి తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోని 150 చిత్రాల్లో అందాల రాణిగా 'కాంచనమాల' అందాల కన్నా మిన్నగా ఎందర్నో ఆకర్షించి, అలరించింది. కానీ దర్శకుడు శ్రీధర్ తన సినిమాకు 'పేరు పెట్టినట్లుగా' కాదలిక్కు నేరమిల్లై ప్రేమించడానికి వ్యవధి లేదన్నట్టు, ఎవర్నీ ప్రేమించకుండా, పెళ్ళి చేసుకోవడానికి వీలులేని దేవతా స్త్రీ అయిపోయింది. అయితే దేవతా స్త్రీకి ఉన్న అందం ఉన్నప్పటికినీ వారికున్న గర్వం లేని తారగా అందర్నీ అభిమానించి, అమాయకతతో, వాత్సల్యంతో అయిన వాళ్ళయిన తల్లితండ్రుల దుష్కార్యాలకు బలైపోయింది. 1946 సం॥ములో జన్మించిన కాంచన నిండు యవ్వనం కొవ్వొత్తి వెలుగులా పరిశ్రమకూ, తండ్రికీ వెలుగునిచ్చి, తాను చీకటిలోకి వెళ్ళిపోయింది. తండ్రి ఆగర్భ శ్రీమంతుడే – కానీ వ్యసనపరుడు. ఆస్తినంతా దుర్వ్యయం చేసాడు. తల్లి పెంపకంలో పెరిగి, కుటుంబ పోషణ కోసం ఎయిర్ హోస్టస్‌గా పనిచేసి, దశ తిరిగి సినిమాల్లోకి వచ్చి లక్షలకు లక్షలు సంపాదించి, తండ్రి చేసిన మోసాలతో అంతా ఊడ్చుపెట్టుకుపోయి, అస్వతంత్రయై పెళ్ళి కూడా చేసుకొనివ్వకపోవడంతో 34, 35 సంవత్సరాల వయసులోనే సినిమా రంగానికి 'టాటా' చెప్పి బెంగుళూరు వెళ్ళిపోయింది. ఇన్నిన్ని దుర్మార్గాలు చేసిన తండ్రిపై దావా వేసి 15 కోట్ల రూపాయల ఆస్తిని గెలుచుకుందిగాని, ఆ ఆస్తిని తాను అనుభవించకుండా, తిరుమల తిరుపతి దేవస్థానములకు వ్రాసి యిచ్చిన ధర్మపరురాలు ఆమెయే! ఒక్క కాంచన! ●

## ప్రశాంత జీవితమే ఆమె ఆస్థి అయింది

ఇప్పటితరానికి 'కాంచన' అంటే గుర్తురావడానికి కొంత సమయం పట్టొచ్చు. కానీ, 1980కి ముందు ఆమె దక్షిణాది వెండితెరపై జగజ్జేయంగా వెలిగిన ఓ తార. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ సినిమాలతో పాటు బాలీవుడ్‌లోనూ అడుగుపెట్టి సుమారు 150 సినిమాలు చేసిన అందాల అగ్రతార.

మచిలీపట్నం నుంచి వలసవచ్చిన ఆమె తల్లిదండ్రులు మద్రాసులో స్థిరపడటంతో 'కాంచన' ఇక్కడే జన్మించారు. ఆమె జన్మనామం వసుంధర. 1946లో ఆమె జన్మించినపుడు తండ్రి మంచి ఆస్తిపరుడు. కాకపోతే ఆయనకు గ్యాంబ్లింగ్‌లో డబ్బులు పోగొట్టుకునే వ్యసనం ఒకటుంది. దీనివల్ల ఆగర్భ శ్రీమంతుల కుటుంబంలో పుట్టినా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చవిచూశారు. తండ్రి జూదాల వల్ల ఆమె ఎక్కువగా తల్లి పర్యవేక్షణలో పెరిగారు. చదువుకునే రోజుల్లో వారి కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగా దిగజారింది. దీంతో ఆమె చదువు ఆగిపోయింది. అయితే అప్సరసలా ఉండే అందం ఆమెను కాపాడింది. ఎయిర్‌హోస్టెస్ వృత్తిలో చేరి కుటుంబానికి అసరాగా నిలిచారు. అలా, జీవితం గడిచిపోతున్న సమయంలో 1962–63 మధ్య కాలంలో జరిగిన ఓ సంఘటన ఆమె జీవితాన్ని తారాపథంలో కొత్త మలుపు తిప్పింది. ఏం ప్రయోజనం, ప్రజలకు ఆనందం పంచిన కాంచనకు దక్కిందేఁవిటి; కన్నవారు ఆస్తి కన్నం వేశారు. మోసం చేశారు.



# ఘంటసాల రత్నకుమారుని అవిశ్రాం ధ్వన్యాను దీర్ఘత్వం



ఘంటసాల రత్నకుమార్

**రసమో, భావమో! జీవదర్ధసుకుమార**
**వ్యంజనామంజు శబ్ద సమసారచనంబో**
**సాదు హృదయ స్పంధ ప్రతిష్ఠాకదా విసరంబో**
**వాగర్ధ కలా కలాప వాగ్విభవ వాణీ సందేశంబో**
**తీయని తెలుగు రమ్యాక్షర పదారాధకుని**
**నుతించుదు, దీవించుదు దీర్ఘాయుష్మంతుడందు!**

(ఇందు కొన్ని రాయప్రోలు వారి మాటలను వాడుకున్నందుకు నా పాఠకులు నను మన్నింతురు గాక!) – 'గోటేటి'

ఎందుకంటే ఘంటసాల రత్నకుమారుడు తండ్రివలె భాషా శుచీ, రుచీ, రసజ్ఞత, విజ్ఞత, వినయం, వివేకం, విమలం, సవి మల స్వభావం, సంప్రదాయం, సత్సంగీతాచారం, మాతృ, పితృ భక్తిని పుణికి పుచ్చుకున్న వాడైనందున పై పదాలకన్నా శోభనములు కూర్చు పదాలు నా పెదవులపై వ్రాలాయి కావున వ్రాతగాడుగా కలంతో ప్రవహింపచేసింది నా వాగ్వాణి.

అనువాద చిత్రాలకు గొంతు ఎరువు యివ్వడం ఆషామాషీ కాదు. దాని కెంతో ప్రజ్ఞ, ఉపజ్ఞలు, ధారణాశక్తులు కావాలి. చిత్రంలోని పాత్ర నైసర్గి కం, సందర్భ సమయా ల్లోని సహజత్వాన్ని స్వరంలో కొనితేవాలి. పాత్రరూపం లోని స్వభావం, సందర్భశుచిగా స్వరం రవళించాలి. వీటన్నిటికన్నా ప్రధానం 'గళ'ధారికి సరళ స్వభావం ఉండాలి. నారద తుంబుర గానగంధర్వాది గాయకుల స్వర సంగీత మాధుర్యాన్ని పుణికిపుచ్చు కున్న అస్మత్ప్రేయోభిలాషి పద్మశ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు సావిత్రమ్మల అనుంగు కుమారుడైన రత్నకుమారుని కివన్నీ తెలియనివైతే కదా చెప్పుకోవాలి. నాకొక చిత్రం లోని కథానాయకునికి, అనువాద సంభాష ణల్ను చెప్పినప్పుడే అతని సంభాషణ గరిమను గ్రహించాను. ఘంటసాల వారు నాపై చూపించిన అపార వాత్సల్యాన్ని కూడా రత్నకుమారుడు పుణికిపుచ్చుకున్నాడు. తల్లిపైన అపారభక్తీ కలవాడు. మరో నా ఆత్మీయు కవి కొసరాజుపై, ఆయన రచనలపై ఉపన్యసించిన తీరుని జూచి 'వక్త'గా రత్నకుమారునికున్న ఔచిత్యం, ప్రతిభ గ్రహించాను. సాంస్కృతికంగా అనుభవం పండించుకుంటూ 'ఆస్కా'లో సాంస్కృతిక శాఖా నిర్వహణం చేస్తున్న త్రికరణశుద్ధిమంతుడు 32 సం॥ములుగా నేపథ్య భాషితునిగా ఉంటూ, వెయ్యినొక్క దక్షిణ భాషా చిత్రాలకు పనిచేసిన అనుభవం కలవాడు, ఇటీవల పన్నెండు గంటల పాటు అవిరామంగా, సంభాషణలు చెప్పి గిన్నీస్ బుక్ రికార్డులో స్థానం సంపాదించాడు. భేష్ భేష్ భేటా ఘంటసాల వంశాబ్ధి కంఠసాలా వర్ధిల్లు వసుధున్నంతవరకు. ●



తల్లి సావిత్రమ్మ అనురాగమే రత్నకుమార్‌కు శ్రీరామరక్ష

# పెద్దలపై, గురువులపై అవిధేయత తగదు!

**అభివాదన శీలస్య నిత్యం వృద్ధో పసేవినః ।**
**చత్వారి తస్య వర్ధన్తే ఆయుర్విద్యాయ శోభలమ్ ॥** (మనుస్మృతి)

జ్ఞానులను, వృద్ధులను, పెద్దలను శ్రద్ధతో సేవించినవారికి నాలుగు వరాలు ప్రాప్తిస్తాయి. "దీర్ఘాయువు, శాస్త్రవిద్యలు, విశేషీయమైన కీర్తి, ఆత్మబలము" అనే నాలుగు సద్గుణాలు వారిని వరిస్తాయని మహర్షి మనువు అన్నారు.

ఋషులు మంత్రద్రష్టలు, త్రికాలజ్ఞులు, వారు సత్యమే బోధిస్తారు. సత్యమే వచిస్తారు. వారి మాటల్లో కాని, వారి శాస్త్రాల్లోగాని అసత్యమనేది ఉండేందుకు వీలు లేదు. మనలో సరియైన పరిశీలనాత్మకు దృష్టి లేకపోవడం వల్ల సత్యాసత్యాలను సరిగ్గా తెలుసుకోలేకపోతున్నాం. అందుకే ఆచార ధర్మాలను తెలుసుకోవాలంటే "సత్య నేత్రము" అనే సంస్కారం ఉండాలి.

స్వయంగా సమస్త శాస్త్రాల జ్ఞానాన్ని గ్రహించి, శిష్యులకు అతి ఉత్తమమైన నడవడికను నేర్పి, వారిని జ్ఞాన సంపన్నులుగా చేసేవాడు ఆచార్యుడు. శిష్యుడు ఆచార్యుని ఆదేశాలను పాలించేవాడై ఉండాలి. అందరికీ ప్రియ పాత్రుడుగా, విశ్వాస పాత్రుడుగా మెలగాలి. సమస్త ప్రాణుల యందు దయ కలిగి ఉండాలి. శిష్యుడికి సోమరితనం పనికిరాదు. తమోగుణాన్ని త్యజించాలి. ఎప్పటి కార్యం అప్పుడే ముగించాలి. ఏ పనినీ వాయిదా వేయకూడదని ఉపనిషత్తులలో ఋషులు ప్రబోధించారు.

ఒక ఆశ్రమంలో గురువుతో పాటు శిష్యుడు నివసిస్తున్నాడు. ఇద్దరి కుటీరాలు వేరువేరుగా ఉన్నాయి. ఒకరోజు సాయంత్రం పెనుగాలికి గురువు కుటీరం పైనున్న తాటాకుల్లో రెండు ఎగిరిపోయాయి. గురువు శిష్యుని పిలిచి, "నాయనా! కుటీరంపై తాటాకులు ఎక్కడికో ఎగిరిపోయాయి. వెతికితెచ్చి కుటీరంపైన (యధాస్థానంలో) పెట్టరా" అని అన్నాడు. ఆ శిష్యుడు సోమరివాడు. గురువుగారితో "ఇప్పుడు చీకటి పడింది. చీకటిలో ఎక్కడని వెదకను? వెదికినా అవి కనిపిస్తాయా? కనిపించినా కుటీరంపై ఎట్లా పెట్టగలను? ఎక్కడ చూసినా అంధకారంగా ఉంది. రేపు ఉదయం చూస్తాను" అన్నాడు.

గురువు రాత్రంతా చలిగాలికి వర్షపు తుంపరలకు చాలా ఇబ్బందిపడ్డాడు. లోపలకు నీరు చేరిపోయి కుటీరంలోని వస్త్రాలు, పుస్తకాలు, దర్భాసనం, కమండలం, జపమాల మొదలైన పూజా వస్తువులన్నీ తడిసి ముద్దయిపోయాయి. గురువు అనుష్ఠానానికి అంతరాయం కలిగింది.

తెల్లవారగానే గురువు శిష్యుని లేపి "కుటీరం పై కప్పుపై రెండు తాటాకులు కప్పరా! వర్షం వలన కుటీరమంతా జలమయం అయింద"ని మరల చెప్పాడు. ఆ మాటకు శిష్యుడు "వర్షం జోరుగా కురుస్తోంది ఇప్పుడెట్లా కప్పేది? వర్షం తగ్గిన తరువాత తప్పక తాటాకులు కప్పుతాను గురువుగారూ" అన్నాడు. కొద్దిసేపటికి వర్షం ఆగిపోయింది. సూర్యభగవానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.

గురువు మరల శిష్యునికి కుటీరం పైకప్పు విషయం చెప్పాడు. శిష్యుడు కదలడం లేదు. గురువు గట్టిగా మందలించేసరికి – "అయ్యా! ఇప్పుడు వర్షం ఆగిపోయింది కదా. తాటాకులతో పనేమిటి? తరవాత చూద్దాంలెండి" అని అక్కడినుండి నిష్క్రమించాడు. శిష్యుడంటే ఇట్లా ఉండకూడదు. పరమార్ధ మార్గంలో ఏమాత్రం సోమరితనానికి తావీయకూడదు. ఎప్పుడు చేయాల్సిన పని అప్పుడే చేయాలి. అందుకే రుషులు

**స్వాధ్యాయానా ప్రమదఃదేవ పితృకార్యాబద్యాం నప్రమది తవ్యం**
**మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ, అతిథి దేవోభవ**


అని బోధించారు.

ధర్మశాస్త్రాలను చదవడంలో, తల్లిదండ్రులను, ఆచార్యులను, విద్వాంసులను సేవించడంలో ఎప్పుడు సోమరితనం చూపకూడదని శాస్త్రాల్లో ఉపదేశించారు. శిష్యుడు ఉత్తమ గుణశీలాలు కలిగి ఆచార్యుని సేవించాలని ధర్మశాస్త్రాలు బోధిస్తున్నాయి.

**– కె.మల్లికార్జున,** బళ్లారి

## ముఖపత్రం

**నర నారాయణం నమోస్తుతే**
**యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పాత్రో ధనుర్ధరః**
**తత్ర శ్రీవిజయవో భూతిః ధృవ నీతిర్మతిర్ముహః**



# మహాత్మాగాంధీకి ముందే మనకో మహాత్ముడుండేవాడు! మంగిపూడి వెంకటశర్మ

మన తెలుగువాళ్ళు అన్నిటా ముందే ఉంటారు. అయితే తమకు తాముగా ప్రచారం చేసుకోరు. ఎదిగినవాళ్ళు, వాళ్ళకు ప్రచారం చేయరు. ఇది మనకున్న ప్రధాన రోగం. ఈ రోగాన్ని నివారించి, వాళ్ళకు నివాళులర్పించాలని 'ప్రముఖాంధ్ర' కంకణం కట్టుకున్నది. వారే వృత్తి వర్ణం వారనే బాధ 'ప్రముఖాంధ్రకు' లేదు. వారు తెలుగువారనే ఘనతను, ఘనకీర్తిని పునస్స్మ(శ్చ)రణం చేయడమే ధ్యేయంగా పెట్టుకుని పద్దెనిమిది సంవత్సరాలుగా 'ప్రముఖాంధ్ర' సేవ చేస్తుంది. ప్రస్తుత విషయానికి వచ్చినప్పుడు – మహాత్మాగాంధీకి ముందే అస్పృశ్యతా నివారణను ఎండకట్టడానికి కవితా శంఖరావం చేసిన తెలుగువాడు మంగిపూడి వెంకటశర్మ. నిష్కళంక దేశభక్తుడు.

**వేడుకను జాతీయతను వేగుచుక్క పొడిచె నదిగో**
**కూడి వందేమాతరమ్మని కుక్కుటములరిచెన్**

– 'వందేమాతరమ్' అంటూ 'కలంగళం' ఎత్తి కవితాగానం చేస్తూ, నిస్వార్థ, నిరాడంబర, నిజాయితీ సేవలన్జేసాడా వేంకటశర్మగారు. ఆయన మొట్టమొదటి కవిత **'మాలవాండ్రపాట',** దళిత కష్టాలపై 1909 సంగముులోనే ధ్వనింపచేసాడు. అస్పృశ్యతా ఖండనం' అనే ఉపశీర్షికతో 'నిరుద్ధ భారతము' అనే కావ్యాన్ని రచించాడు. వేదాలూ, ఉపనిషత్తులూ, పురాణాలూ, కావ్యాలూ, శ్రుతులూ, ధర్మశాస్త్ర గ్రంథాల నుండీ విస్తృతంగా, సోదోహరణహారంగా సత్యాలను వెలికితీసి అంటరానితనం ఎంతటి నీతిబాహ్యమో ఆ గ్రంథంలో నిబద్ధతతో నిర్ధారణ చేస్తూ వ్రాసిన ఆ గ్రంథము అచ్చు రూపంలో రావడానికి తొమ్మిది సంవత్సరాలు పట్టింది. ఆ కాలంలోని కవులకు వ్రాయడమే తక్క, ముద్రించుకొనే శక్తి లేదు. శ్రీమంతుడెవరికైనా అంకితమిచ్చి, వారిచ్చిన ద్రవ్యంతో అచ్చు వేసుకునేవారు. ఆయన మిత్రులు కూడా ఆ సలహానే యిచ్చారు. ఆయన యిష్టపడలేదు. 'అప్పుడపు కూడు భుజించడం యిష్టం లేదని పోతనగారి వలె తిరస్కరించారు. పదేళ్ళు వేచియుండి, స్వార్జితమైన డబ్బుతో 1915 సం॥ములో అచ్చొత్తించారు. రెండో ముద్రణం అవసరమైనప్పుడు, ఆయనే తన ద్రవ్యంతో ముద్రించడం జరిగింది. మూడో ముద్రణను 1933 సం॥ములో దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు గారు ముద్రించారు. ఈ గ్రంథం నెట్‌లో లభిస్తుందని (ఆయన మనవడు చేబియ్యం సూర్యనారాయణమూర్తి (ఫోన్ నెం. 40–27054492), ఆయన జీవితంలోని సాహిత్యసేవ, దేశ సేవలను గుర్తించిన డా॥ రంకిరెడ్డి రామమోహన్‌రావు (మొబైల్ నెం. 9908794689) విషయాల నెఱుకపరిచిన విషయాలనాధారంగా) ఈ వ్యాసంలోని సత్యాలను తెలుసుకోవడం జరిగింది.

దేశభక్తిని ప్రేరేపించే శక్తి, సంఘ సంస్కరణాసక్తి, ఆయన రచనల్లోని ప్రధానాంశం. ఆయన 100 గ్రంథాలను వ్రాసినట్లు తెలుస్తూంది. నేల విడిచి సాము చేసిన వ్యక్తి కాదు. తాను రచనలో వ్యక్తీకరించిన సామాజిక రుగ్మతలపై ఆయన అవిశ్రాంత పోరాటము చేసారు. **"మాట దక్కించుకొనుటెల్ల మంచి మాట – ఆగబోదింక ఎవరడ్డుపడిన – నడచెనిదె నేడు శ్రీ జగన్నాథ రథము – దారి తొలగుట కంటె సాధనము కలదె!"** అంటూ తన దృక్పథానికి తిరుగులేదంటూ శంఖారావం చేసారు. శ్రీశ్రీ జగన్నాథ రథచక్రాల రచన రావడానికి ఇరవై అయిదు సంవత్సరాలకుముందే, శర్మగారి నిరుద్ధ భారతం కావ్యం వెలువడింది. పైన పేర్కొన్న పద్యము ఈ కావ్యంలోని చిట్టచివరి పద్యం.




మంగిపూడి వెంకటశర్మ

వేడుకను జాతీయతను వేగుచుక్క పొడిచేనదిగో–అన్న అభ్యుదయ జాతీయ భావ సమ్మిశ్రిత గీతం, మహాకవి గురజాడ వారి దేశమును ప్రేమించుమన్నా!' అన్న గీతానికి ముందు వ్రాసినదే. గురజాడ, శ్రీశ్రీ మహాకవులకు ముందే తన 'ప్రగతి వాణి'ని వినిపించిన మంగిపూడి వెంకటశర్మగారనే సత్యం మాకు కూడా ఇప్పుడే తెలిసింది. 'బ్రతకనేర్చిన పత్రికలు' ఇలాటి మహామహుల గురించి ఎక్కువగా వ్రాయరు.

'అంటరానితనం'పై కలాన్ని శరంలా సంధించిన తొలి ప్రజాకవి శ్రీ శర్మగారే! ఒకప్పటి కృష్ణా జిల్లా, ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాయైన 'పిప్పర' గ్రామంలో 130 ఏండ్ల క్రితం ఓ చిన్న బ్రాహ్మణ కుటుంబంలో ఆయన జన్మించారు. వారి రచనలు తొలుదొల్తగా 'భారతి', 'ఆంధ్రభారతి' కృష్ణా పత్రిక వంటి పత్రికల్లో విరివిగా ప్రచురించారు. కాశీనాధుని నాగేశ్వరరావుగారు, కొండా వెంకటప్పయ్యగారు వీరి నెంతగానో అభిమానించినట్లు తెలుస్తూంది. ఆయన స్వతంత్ర భావాలు కలవాడే కాదు, మనిషి కూడా స్వతంత్రుడు. ఎవరివద్దా మోకరిల్లి, చేయి చాచినవాడు కాడు. శ్రేయోభిలాషిగా, అట్టడుగు బడుగుల అభ్యున్నతికి అహరహమూ సేవలందించి, 1951 సం॥ము ఏప్రిల్ 29వ తేదీనాడు కన్నుమూసారు. వారు పుట్టిన తేదీన గుర్తించి, వారి శ్రేయఃకాములు చేసే శర్మగారి జయంత్యుత్సవాన్ని పురస్కరించుకుని, ఈ విషయం గ్రహించాం. జాతి, మతం, కులం, ప్రాంతం దురభిమానాలతో కుమిలి కమిలిపోతున్న నాయకులు, ఇలాటి సత్యసంధులనూ, స్వచ్ఛంధ సేవా పరాయణుల్ను తెలుసుకుని – ఒక్కసారైనా వారిని స్మరించి, ఆదర్శంగా చేసుకుని నడుచుకోవడానికి దోహదం కావాలి. ●

SOUTHERN TRAVELS
happy holidaying...
SOUTHERN TRAVELS PVT.LTD.
(Recognised by Ministry of Tourism, Govt. of India) Since 1970
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.
Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466
Fax : 011-2875 7308, 4250 2090
e-mail : info@southerntravels.in
Winners of National Award as "The Best Domestic Tour Operator" 2 Times in a row securing 1st Position in India from the Ministry of Tourisim, Govt. of India
Book online through www.southerntravels.com
Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets
Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027
Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565
Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN
ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ
HOTEL SOUTHERN
style. comfort. enjoy.
ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతి తెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.
Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport



# శ్రీ భగవద్గీతా మకరందం!



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

## 82

## పండ్రెండవ అధ్యాయము - భక్తి యోగము

**12. శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే**
**ధ్యానాత్కర్మఫలత్యాగస్త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్**

**వ్యాఖ్య :** ఇచట అభ్యాసమని చెప్పనచోట వివేకముతో గూడిన అభ్యాసమనియు, జ్ఞానమని చెప్పినచోట శాస్త్రజన్యజ్ఞానమని,ధ్యానమని, ధ్యానకాలమందు మాత్రము విషయదోషములేని స్థితియని, అనగా ధ్యానాభ్యాసియొక్క స్థితియని గ్రహించుకొనవలెను.

'జ్ఞానాద్ధ్యానం వశిష్యతే' – 'వాచా' జ్ఞానముకంటె అనుభవపూర్వకమైన జ్ఞానము గొప్పది. జ్ఞానవిషయములను తదేకనిష్ఠతో చింతనచేయుటే, అనుభూతమొనర్చు కొనుటే ధ్యానము. కాబట్టి 'వాచా' జ్ఞానముకంటె శాస్త్ర జన్యజ్ఞానముకంటె ధ్యానము గొప్పదని వచింపబడినది.

'ధ్యానాత్కర్మఫలత్యాగ:' – కర్మఫలములను త్యజించువానిమనస్సు అసంగమై, విషయదోషము లేనిదైయుండును. ధ్యానాభ్యాసికి ధ్యానకాలమందు మాత్రము చిత్తము నిర్విషయమైయుండును. త్యాగికి ఎల్లప్పుడును అట్లేయుండును. కనుకనే ధ్యానముకంటె కర్మఫలత్యాగము శ్రేష్ఠమని చెప్పినారు. దీనినిబట్టి నిష్కామకర్మయోగమెంత మహిమ గలిగియున్నదో స్పష్టమగుచున్నది. జనులలో అధికులకు నివృత్తి కంటె ప్రవృత్తి సంస్కారమే ఎక్కువగ యుండియుండును. కాబట్టి అట్టివారు కర్మలనాచరించుచు కర్మఫలత్యాగమును చక్కగ అలవాటు చేసికొనినచో వారు ధ్యానాభ్యాసికంటె, జ్ఞానాభ్యాసికంటె గొప్పస్థానమును బొందినవారగుదురు. మఱియు భక్తికొఱకైనను, ధ్యానముకొఱకైనను, జ్ఞానము కొఱకైనను చిత్తశుద్ధి చాల అవసరము.అదియో, నిష్కామకర్మయోగముచే, కర్మఫలత్యాగముచే లభించుచున్నది. కాబట్టి అద్దానిని చక్కగ అనుష్ఠించిన మాత్రమునే – పునాది గట్టిగనుండి పైనగల మేడయు సుస్థిరముగ నుండునట్లు – ధ్యాన, జ్ఞానాదులన్నియుకూడ చక్కగ అభివృద్ధి నొందగలవు. కనుకనే భగవాను డీశ్లోకమున నిష్కామకర్మయోగము (కర్మఫలత్యాగము) యొక్క ప్రాశస్త్యమును వెల్లడించిరి.

'త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్' – కర్మఫలత్యాగముచే, ఈశ్వరార్పణ బుద్ధిచే చిత్తము శుద్ధమగుటవలన వెంటనే శాంతి ఉదయించుచున్నది. కర్త ృత్వత్యాగమువలననే, అహంభావత్యాగమువలననే, దోషత్యాగమువలననే, ప్రాపంచిక విషయ సుఖత్యాగము వలననే శాంతి లభింపగలదు. చిత్తమందలి దోషములు తొలగుటయే శాన్తికి మార్గము, (తేషాంశాన్తిశ్శాశ్వతీ నేతరేషామ్); ఏలయనగా నిర్మలచిత్తమున ఆత్మ ప్రత్యక్షము కాగలదు.దుఃఖభూయిష్ఠమగు ఈ సంసారమున ప్రతివాడును శాంతినే అభిలషించు చున్నాడు. కాని ఆ శాంతి యెట్లు లభింపగలదో తెలియజాలకున్నాడు. 'త్యాగాత్ శాంతిః' – త్యాగము వలననే శాంతిచేకూరునని భగవాను డిచట స్పష్టముగ తెలియ జేసెను. కాబట్టి విషయసుఖములను, కర్మఫలములను, మమత్వమును, అహంభావమును, కర్త ృత్వమును,త్యాగముచేసి పరమశాంతిని జీవుడనుభవించవలెను.

**13. అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ**
**నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ.**

**14. సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః**
**మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః**

**వ్యాఖ్య:–** ఎట్టివాడు తనకు ప్రియుడో భగవానుడు ఏడు శ్లోకములద్వారా చెప్పుచున్నాడు. ముప్పదియైదు సుగుణములను పేర్కొని 'ఇవి కలవారే నాకుప్రియుడు' అని శ్రీకృష్ణపరమాత్మ తెలియజేయుచున్నారు. ఈ గుణములన్నియు 'అద్వేష్టా' అను పదముతో ప్రారంభమగుటచే 'అద్వేష్ట ృత్వాది' గుణములని ప్రసిద్ధికెక్కినవి. ఈ ముప్పదియైదున్ను ముప్పదియైదు పాఠములు, లేక పాఠ్యవిషయములు అయివున్నవి. విద్యార్థి పరీక్షలో అన్ని పాఠ్యవిషయములందును ఉత్తీర్ణుడైనచో మాత్రమే పై తరగతికి బోవుటకు అర్హత గలిగియుండు విధమున ఈ 35 సుగుణములను చక్కగ గలిగియుండువాడు మాత్రమే భగవంతునకు ప్రీతిపాత్రుడు కాగల్గును. ఇవి లేనివాడు భగవత్కృపకు పాత్రుడు కానందున అత డీ జననమరణసంసారప్రవాహమున కొట్టుకొనుచునే యుండును. దుఃఖమునుండి విడువబడవలెనని, భగవదను గ్రహమును సంపాదించవలెను. వారి యనుగ్రహమో ఈ సల్లక్షణములు,ఈ సద్గుణములు గలవానిపైననే ప్రసరించును.

**సమో హం సర్వభూతేషు న మే ద్వేష్యో స్తి నప్రియః**
**యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్.**

అని భగవానుడు చెప్పినరీతిగా, వాస్తవముగ వారికి ఎవనిపైనను ప్రీతిగాని, ద్వేషముగాని లేకున్నను ఎవరు వారిని భక్తితో సేవించుదురో వారిపై వారనుగ్రహమును వర్షింతురు. అట్ట భగవదనుగ్రహమహిమచే ఆత్మజ్ఞానమును,తద్వారా ముక్తిని అతడు పొందియేతీరును. కాబట్టి మోక్షము నభిలషించువాడు, సంసారదుఃఖమును అంతరింప జేసికొనదలంచువాడు, భగవదను గ్రహమును పొందుగోరువాడు ఈ అధ్యాయమందు తెలుపబడిన ఈ భక్తుని లక్షణములన్నిటిని చక్కగ పరిశీలించవలెను.

అనేకులకు భగవంతునిపై ప్రీతి యుండును. కాని అది చాలదు. భగవంతునకు తనపై ప్రీతి జనించినదా యని పరీక్షించుకొనుచుండవలెను.దేవుడు జీవునకు ప్రియుడైనను, దేవునకు జీవుడు ప్రియుడుగానున్నాడా యని చూచుకొనవలెను. అట్టిస్థితి చేకూరెనా ఇక జీవుడు తరించినట్లే,అయితే భగవంతుడు తాను చెప్పిన ఈ సుగుణములు కలవానినే ప్రియుడుగ నెంచుకుని **యోమద్భక్తః సమేప్రియః** మున్నగు వాక్యములద్వారా ఇట తెలియజేసిరి గావున వానిని జీవుడు తప్పక సంపాదించవలసియుండును.

సాధ్యవస్తువును గుఱించి ఒకింతయు, సాధనను గూర్చియే విశేషముగను తెలుపుచుపోవును. కనుకనే దీనిని అనుష్ఠాన వేదాంతగ్రంథమని చెప్పుదురు. మొట్టమొదట స్థితప్రజ్ఞలక్షణములు,తదుపరి అద్వేష్ట ృత్వాది భక్తలక్షణములు, ఆ పిమ్మట అమానిత్వాది జ్ఞానగుణములు, ఆ వెనుక 'అభయం' ఇత్యాది దైవీసంపత్తి లక్షణములు – ఈ ప్రకారముగ అనుష్ఠానమును గీతాచార్యులు జనులకు నూరిపోసిరి.

కాబట్టి ముముక్షువులు వానినన్నింటిని చక్కగ శీలించి భగవంతునకు ప్రీతిపాత్రులై జన్మసార్థకత నొందవలయును. 'సర్వభూతానామ్' – అని చెప్పుటవలన ఏ ఒకరిద్దరిపై ద్వేషములేకుండుట కాదనియు, సమస్త ప్రాణికోట్ల యెడల ద్వేషరాహిత్యము కలిగియుండవలెననియు బోధింపబడినది.

'సంతుష్టః సతతమ్' – ఏ కొద్దిసేపో తృప్తిగలిగి మఱల విషయవాంఛలతో గూడియుండుట సరికాదు. ఎల్లప్పుడు సంతృప్తుడై యుండవలయును.

'దృఢనిశ్చయః' – దైవవిషయమునగాని, ప్రపంచవిషయమునగాని స్థిరమైన నిర్ణయములు కలిగి సాధనయందు గట్టి నిశ్చయములతో దృఢవ్రతములతో గూడియుండవలెను. శాస్త్ర, గురువాక్యములందు దృఢవిశ్వాసముండవలెను. ఇది 'ఔనో, కాదో' అను ఊగులాట పనికిరాదు. 'దేవుడున్నాడు, వారిని నేను పొందితీరెదను' అనునట్టి దృఢనిశ్చయములు గల్గియుండవలెను. లేనిచో 'మాయ' చపలమనస్సుని ఊపివేయును.

'మయ్యర్పిత మనోబుద్ధిః' – మనస్సుతోబాటు బుద్ధినిగూడ తనయందు నిలుపవలెనని గీతయం దచటచట భగవానుడు హెచ్చరికలు చేయుచున్నారు. ఏలయనిన మనస్సు వికలాత్మకమైనది గనుక, నిశ్చయాత్మకమగు బుద్ధి దానితో చేరనిచో ఆ మనస్సు చంచలముగనేయుండి లక్ష్యమును సరిగా పొందజాలకుండెడు.

(తరువాయి వచ్చే సంచికలో)